# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జూలై 20, 2025




# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం



**మంథని జూలై 19 (నినాదం):** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరేల్లి కిరణ్ గౌడ్ అన్నారు.శనివారం మంథని మండల పరిధిలోని సూరయ్యపల్లి గ్రామంలో గల ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ వద్ద నీటి సమస్య ఉందని ఇటీవల రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి ముదిరాజ్ కులస్తులు తీసుకెళ్లారు. మంత్రి స్పందించి బోర్ మంజూరు చేశారు. ముదిరాజ్ కులస్తులు, గ్రామస్తులు మా సమస్యను తెలిపిన వెంటనే అర్థం చేసుకుని బోర్ సాంక్షన్ చేపించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటున్న మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మన గ్రామాన్ని మరిత అభివృద్ధి జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్,గ్రామ శాఖ అధ్యక్షులు రేపాక శ్రీనివాస్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జంజర్ల మల్లేష్, యూత్ అధ్యక్షులు చంద్రు విజయ్, నాయకులు జంజర్ల గట్టయ్య,తాటి కంటి రమక్క, జంజర్ల దుర్గరాజు, చెరుకు తోట రమేష్, మహిళలలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయండి



**నర్సంపేట, జులై 18(నినాదం):**
ఈ నెల 23 న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న విద్యా సంస్థల బంద్ ను జయప్రదం చేయాలని వామపక్షాల విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. నర్సంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థి సంఘాలు శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి, పీడీఎస్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, నరేష్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కారకోసం ఈ నెల 23 వ తేదీన రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బంద్ ను చేపట్టడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు,ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయిందన్నారు.కెసిఆర్ ను గద్దె దించే పోరాటల్లో ఈ వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రధాన పాత్ర పోషించాయన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదలు మేము చేయమని మాట తప్పిందన్నారు. పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని, విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని,నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్ రెడ్డి సర్కార్ 2 సంవత్సరలు కావొస్తున్న ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయలేదన్నారు. కనీ సం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా, ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా, ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రవేట్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ, విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపుతూన్నారన్నారు.ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ, ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారం టీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారన్నారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ఎలాంటి పెండింగ్ బకాయిలు పెట్టకుండా,విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ,ఫీజు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలన్నారు. జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23 న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని బంద్ ను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పైస గణేష్, రవి పవన్,వరుణ్ వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కిరణ్, క్రాంతి,ప్రవలిక, కళ్యాణి, శ్వేత,రజిని నాగేంద్ర,గౌతమ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా విలువలకు ప్రతిరూపం దొడ్డా నారాయణరావు

## ఘన నివాళులర్పించిన సిపిఐ నేత ధనుంజయ నాయుడు



**హుజూర్ నగర్,నేరేడుచర్ల జూలై 19 (నినాదం):** సామాన్య ప్రజల హృదయాలలో మట్టి మనిషిగా ఎదిగి మానవతా విలువలకు ప్రతి రూపంగా దొడ్డ నారాయణరావు నిలిచారని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు.శనివారం నాడు నేరేడుచర్ల మండల కేంద్రంలో స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు చిలుకూరు మాజీ ఎంపీపీ దొడ్డా నారాయణరావు సంతాప సభ నిర్వహించిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ధనుంజయ నాయుడు మాట్లాడుతూ సుమారు 39 సంవత్సరాలు ప్రజాపత్రిక ఉన్నప్పటికీ ఏనాడు కూడా అవినీతికి తావులేని సపరి పాలన అందించేందుకు తన యావత్ జీవితం కృషి చేశారని, చిలుకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా పనిచేసిన కాలవలు సుమారు 1400 ఎకరాల భూములను నిరుపేదలకు అందేలా కృషి చేసిన మహనీయుడని, అనేక మంది ఇల్లు లేని వారిని సమీకరించి ఆమరణ నిరాహార దీక్షలు చేసి వారందరికీ ఇండ్లు నిర్మించి ఆ కాలనీకి రావి నారాయణరెడ్డి గారి పేరు పెట్టిన పోరాటయోధుడు నారాయణరావు అని ఆయన గుర్తు చేసుకున్నారు. కేవలం పార్టీ కార్యక్రమాలకి పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాలైన చదువు వెలుగు సారా వ్యతిరేక ఉద్యమం మద్యపాన వ్యతిరేక ఉద్యమాల్ని ముందుండి నడిపించి చిలుకూరుకు ఆంధ్రప్రదేశ్లోనే మొదటి బహుమతి వచ్చే విధంగా కృషి చేసిన ఘనత నారాయణ రావుది అని అలాంటి మహనీయుడి సంతాప సభ కార్యక్రమం ఈనెల 21వ తేదీ చిలుకూరులో ఏర్పాటు చేయనైనదని ఈ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఏపీ సిపిఐ కార్యదర్శి రామకృష్ణ స్థానిక మంత్రివర్యులు నలమాధ ఉత్తమ కుమార్ రెడ్డి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి నలమాద పద్మావతిరెడ్డి అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర అధ్యక్షులు హాజరవుతున్నారని ఇట్టి సభకు సిపిఐ పార్టీతో పాటు అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయవలసిందిగా ధనుంజయ నాయుడు కోరారు. కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పట్టణ సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ కళమ్మ వాసు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలకు సన్నద్ధం కావాలి

## స్వచ్ఛ రాజకీయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



**జమ్మికుంట, జూలై 20 (నినాదం):** గ్రామాల్లో పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రోజున సిపిఎం పార్టీ జమ్మికుంట, ఇల్లంతకుంట, హుజురాబాద్, ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సువర్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగినది.ఈ యొక్క సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ, దేశంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, రైతు,కార్మిక, వ్యవసాయ కూలీలు మరియు పేద మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం మోపుతూ పరోక్ష దోపిడిని కొనసాగిస్తుందని, కొద్ది మంది పెట్టుబడిదారుల కోసం వారి ఆస్తులు పోగుపడేందుకు తన విధానాలు కొనసాగిస్తుందని, ఒకపక్క దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి, ఉపాధి,ఉద్యోగ అవకాశాలు తగ్గాయని, దేశంలో బిజెపి ఎలుబడిలో కొత్తగా పరిశ్రమలు సృష్టించక పొగా, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ కారు చౌకగా గుత్తా పెట్టుబడుదారులకు బడా పారిశ్రామిక వ్యక్తులకు దోచిపెడుతుందని పక్క దేశాలతో యుద్ధం పేరుతో ప్రజా సమస్యలను పక్కదోవ పట్టిస్తూ ప్రశ్నించే వ్యక్తులను సంఘాలను అణిచివేస్తుందని, ఆరోపించారు. మతపరమైన విద్వేషాలను రెచ్చగొడుతూ, దేశంలో వివిధ రాష్ట్రాలలో జాతుల మధ్య తెగల మధ్య విద్వేషాలు సృష్టించి తన రాజకీయ ఉనికిని కాపాడుకుంటుందని, మతం వ్యక్తిగత విశ్వాసం అయినప్పటికీ, దానిని రాజకీయాలకు పులిమి బిజెపి లబ్ధి పొందుతుందని, ఒకపక్క దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతుంటే, మతమౌఢ్యం సృష్టించి స్వార్థ రాజకీయాలకు పాల్పడుతుందని, గతంలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతాంగ పోరాటంతో దిగివచ్చిన మోడీ ప్రభుత్వం, మళ్లీ ఇప్పుడు స్వాతంత్రానికి పూర్వం కొన్ని సాధించుకున్న కార్మిక చట్టాలు కొన్ని, స్వాతంత్రం వచ్చాక కార్మికుల పోరాటాలతో సాధించుకున్న చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొస్తూ, పని గంటలు పెంచుతూ ఉద్యోగ భద్రత లేకుండా చేస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా వారి లాభార్జన ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని, కొన్నింటిని మాత్రమే అమలు చేసి, ఇంకా మహిళలకి 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, పూర్తిస్థాయిలో రుణమాఫీ, 4000 రూపాయల పెన్షన్, నిరుద్యోగ భృతి లాంటి హామీలను అమలు చేయకపోతే ప్రజా వ్యతిరేకతను మూటకటుకుంటుందని, అలాగే పైకి చూడ కేంద్ర ప్రభుత్వంతో విభేదిస్తున్నట్టు ప్రచారం చేస్తూ, మోడీ ప్రభుత్వ విధానాలను వంత పాడినట్టు రాష్ట్రంలో కూడా అమలు చేస్తుందని తెలిపారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ తాను సొంతంగా బలమున్న స్థానాలలో పోటీ చేస్తుందని తెలిపారు. అలాగే ప్రజా సమస్యలపై నిరంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, కొప్పుల శంకర్ ఇల్లంతకుంట మండల కార్యదర్శి చెలుపురి రాములు, సైదాపూర్ మండల కార్యదర్శి గుండేటి వాసుదేవ్, మండల నాయకులు జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, శ్రీకాంత్, కన్నం సదానందం, కొత్తూరు మల్లయ్య, మల్లేష్, అశోక్, రాచపల్లి ఐలయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### అమరుడా నీ మరణం మరువలేనిది

# నీ ఆశయాలను సాధిస్తాం

## తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డా నారాయణ రావు సంతాప సభలో పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



**హుజూర్ నగర్,గరిడేపల్లి జూలై 19 (నినాదం):**
తెలంగాణ సాయుధ పోరాట యోధులు కమ్యూనిస్టు పార్టీ ఈ ప్రాంత ఉద్యమ నిర్మాత కామ్రేడ్ దొడ్డ నారాయణరావు మరణం వామపక్షాలకు సీపీఐ కే కాకుండా ప్రజాస్వామ్య వాదులం దరికీ తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు అన్నారు. ఈరోజు గరిడేపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో దొడ్డ నారాయణ రావు సంతాప సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం నవాబులకు, నవాబు సైన్యానికి, రజాకార్లకు, దొరలకు, దేశ్ముకులకు వ్యతిరేకంగా, తుపాకీ పట్టుకొని పేద ప్రజల పక్షాన పోరాడిన యోధుడు ఆయన అని అన్నారు. ఆయన నాయకత్వంలో ఈ ప్రాంతంలో ఉన్న బేతవోలు, లింగగిరి జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి, దొరల అదీనం లో వున్న వేలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన ఘనత నారాయణరావు గారిదని ఆయన అన్నారు. ఆయన 96 సంవత్సరాల వయసులో కూడా నవ యువకుడిలా ఉండి, పార్టీ నాయకత్వానికి ఎల్లప్పుడూ మార్గ నిర్దేశం చేస్తూ సూచనలు సలహాలు ఇస్తూ ఉండేవారని, ప్రతి పార్టీ కార్యక్రమం లో పాల్గొనేవారని, వారి లేని లోటు పూడ్చలేనిదని అన్నారు.

వారి ఆశయ సాధనకు మనమంతా కంకణబద్దులం కావాలని ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సహాయ కార్యదర్శి పోటు పూర్ణచంద్రరావు, పోటు కృష్ణబాబు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకట్ రెడ్డి, మామిడి శీను, తిరగమల్ల కిరణ్, కట్ట అశోక్,బాలశౌరి, పగడాల శీను,సుందరయ్య, మట్టయ్య, పెద్దోజు అనిల్, రామచంద్రు, సాయిలు, నాగయ్య, యల్లయ్య పాల్గొన్నారు.

# న్యాయవృత్తి ఎంతో పవిత్రమైనది

## లా కళాశాల ప్రిన్సిపల్ భగవత్ గీత

## భాస్కర్ లా కళాశాలలో వీడ్కోలు కార్యక్రమం సమావేశం



**చేవెళ్ల జులై 19( నినాదం):**
న్యాయవృత్తి ఎంతో పవిత్రమైనదని భాస్కర్ లా కాలేజ్ ప్రిన్సిపల్ భగవత్ గీత అన్నారు.శనివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ లోని భాస్కర లా కళాశాలలో లా ఫైనల్ ఇయర్ విద్యార్థులకు సెకండ్ ఇయర్ విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జే బీ ఈ ఎస్ డైరెక్టర్ డా. సి హెచ్ సంజయ్ భాస్కర లా కళాశాల ప్రిన్సిపాల్ డా. భగవత్ గీతా పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసిఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ న్యాయవృత్తి ఎంతో పవిత్రమైనదని,న్యాయ వ్యవస్థ అనేది సమాజానికి అత్యంత ముఖ్యమైన స్తంభం, ఇది న్యాయాన్ని, సమానత్వాన్ని, నిజాయితీని కాపాడుతుంది. న్యాయవాదులు, న్యాయమూర్తులు న్యాయ వ్యవస్థలో పనిచేసే ప్రతి ఒక్కరూ సత్యం ధర్మం కోసం చేస్తారని అన్నారు. న్యాయవృత్తిలో సమాజంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవాల్సి వస్తుందని సమాజ సంరక్షరణ అన్యాయాలను తొలగించి, బలహీనులను రక్షించే దివ్య ధర్మాన్ని రక్షించి,నిష్పాక్షికత న్యాయం ఎల్లప్పుడూ నిష్పాక్షికంగా, భయభ్రాంతులుగా లేకుండా నిలబడాలని మానవాళి నమ్మకం ప్రజలు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంచడం వల్లే సమాజం సుస్థిరంగా ఉంటుందని తెలిపారు. న్యాయవృత్తి కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు, ఇది ఒక తపస్సు. ఇది సమాజంలో న్యాయం, సమత్వం శాంతిని నెలకొల్పే పవిత్రమైన ధర్మం. కాబట్టి, న్యాయవ్యవస్థలో ఉన్న ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గౌరవించి, పవిత్రంగా చూసుకోవాలి. లాయర్ లు గా ఎదుగుతున్నప్పుడు అనేక ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వస్తుంది అని వాటిని ఎదుర్కొని ధైర్యంగా ముందుకు వెళ్తే మీరు గొప్ప లాయర్ లు అవ్వడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో భాగంగా రెండవ సంవత్సరం విద్యార్థులు మూడవ సంవత్సరం విద్యార్థులకు సరదాగా కొన్ని గేమ్స్ ను ఆడించారు, ఫైనల్ ఇయర్ విద్యార్థులు కళాశాలలో గడిపిన క్షణాలను, అనుభూతులను అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో భాస్కర లా కళాశాల అధ్యాపకులు, ఫైనల్ ఇయర్ మరియు రెండవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంట అందరిపై అమ్మ దీవెనలు ఉండాలి

## బోన మెత్తిన ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

## ఆల్ఫోర్స్ లో అంబరాన్నంటిన బోనాల సంబరాలు



**సుల్తానాబాద్ జులై 19 (నినాదం):** ప్రతి ఇంట అందరిపై అమ్మవారి దీవెనలు ఉండా లని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం సుల్తానాబాద్లోని ఆల్ఫో ర్స్ పాఠశాలలో బోనాల పండుగతో పాటు పాఠశా ల గ్రూప్ల కెప్టెన్, వైస్ కెప్టెన్ల ప్రమాణ స్వీకార కార్యక్ర మాన్ని విద్యార్థులచే అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగగా నిలుస్తున్న బోనాల పండుగకు విశిష్టత కలిగి ఉందని ఈ పండుగలో ప్రతి ఒక్కరూ పాల్గొ నాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్క రిపై ఉండాలని ఆకాంక్షించారు. అలాగే పాఠశాల లో నాలుగు గ్రూపులకు నిర్వహించిన ఎన్నికల్లో గెలుపొందిన కెప్టెన్, వైస్ కెప్టెన్ల ప్రమాణస్వీకారో త్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించి గెలుపొందిన వారికి బ్యాడ్జీలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో కెప్టెన్లు వైస్ కెప్టెన్ల పాత్ర కీలకం గా ఉంటుందని విద్యార్థులకు సూచించారు. చివ రిగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాల వేడుకలు అంబారాన్నింటాయి.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం 20 జులై 2025


# మైనంపల్లి హనుమంతరావువి బజారు మాటలు

**దమ్ము, ధైర్యం, ఆధారాలు ఉంటే కేటీఆర్‌పై చేసిన ఆరోపణలను నిరూపించు**
**బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గౌడ్**




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, జులై19, (నినాదం):** బిఆర్ఎస్ పార్టీకి చెందిన బలహీనవర్గాల కార్పొరేటర్లపై దాడులు చేశారు. మైనంపల్లి పై న్యాయస్థానాల్లో,ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తాం.. ఆయన గాంధీ భవన్ లో వీధి భాష మాట్లాడారు.. గుండాల్లాగా వ్యవహరిస్తూ నడిరోడ్డులో దాడులకు పాల్పడ్డారు. హోంశాఖ సీఎం రేవంత్ రెడ్డి చేతిలో ఉంది వారు బాధ్యత వహించాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. బలహీనవర్గాల కార్పొరేటర్లపై అక్రమ కేసులు పెట్టారు. పదిఏళ్ళు రాష్ట్ర మంత్రిగా కేటీఆర్ హైదరాబాద్ ను అభివృద్ధి చేశారు. మైనంపల్లి హనుమంతరావు బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కేటీఆర్ నాయకత్వంలో మైనంపల్లి పనిచేసినప్పుడు షాడో ముఖ్యమంత్రి గుర్తుకురాలేదా.?కేటీఆర్ నాయకత్వంలోనే హైదరాబాద్ నగరంలో బిఆర్ఎస్ అన్ని సీట్లు గెలిచింది.టీడీపీలో టిక్కెట్ దక్కకపోతే కేటీఆర్ మైనంపల్లి 2014లో మల్కాజిగిరి ఎంపీ టిక్కెట్ ఇచ్చారు. మల్కాజిగిరి ఎంపీగా మైనంపల్లి హనుమంతరావు ఓడిపోతే గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష పదవి ఇచ్చారని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ గుర్తు చేశారు. నాకు రాజకీయ పునర్జన్మ ఇచ్చారని మైనంపల్లి హనుమంతరావు కేటీఆర్ కాళ్ళు మొక్కలేదా.. అధికారం ఉందని మైనంపల్లి ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులకు, బెదిరింపులకు తావులేదు. మితిమీరి వ్యవహరిస్తున్న అధికారులు,నాయకులకు కచ్చితంగా సమాధానం ఇస్తాం అన్నారు. శాంతిభద్రతల విషయంలో రేవంత్ రెడ్డి అట్టర్ ఫ్లాఫ్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డికి పరిపాలనపై పట్టలేదు. పదేళ్లు సీఎంగా ఉండటానికి నువ్వు ఎవరు అని కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కేటీఆర్ సీఎం కావాలని అనుకుంటే ఎప్పుడో అయ్యేవారు. రేవంత్ రెడ్డి ట్రాప్ లో మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతున్నారు. దాడులు చేస్తే చూస్తూ ఊరుకొమని రెచ్చగొట్టే వ్యాఖ్యలు మైనంపల్లి మానుకోవాలని మల్కాజిగిరిలో ప్రజలు ఏమనుకుంటున్నారో ఒకసారి మైనంపల్లి తెలుసుకోవాలి మీరు అదే పద్ధతిలో వెళ్తే ఊహించని పరిణామాలు ఉంటాయి. వ్యక్తిగత దాడులు, ఇళ్ల మీద. దాడులు చేస్తున్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందా. గాంధీ భవన్ లో గాడ్సేలు మాట్లాడుతున్నారు. వేదవల్లారా పోలీసులు ఎక్కడ పనిచేస్తున్నారు. ఖమ్మంలో హరీష్ రావు కాన్వాయ్ పై దాడి జరిగితే ఎఫ్ఐఆర్ చేయలేదని ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు మండి పడ్డారు. గాడ్సే మాటలు బంద్ చేయండి అన్నారు.బట్టలు విప్పి కొడతామంటే మేమే వచ్చి మీ బట్టలు విప్పుతాం రౌడీ షీట్లు పెట్టి పోలీస్ స్టేషన్ లో బట్టలు విప్పి కొట్టింది మర్చిపోయారా.? ఫోన్ ట్యాప్ జరుగుతోంది. ఇష్టంవచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు అన్నారు.మేము అధికారంలో వున్నప్పుడు ఇట్లాగే చేస్తే మీరు ఉండేవారా అని ప్రశ్నించారు. నిన్ను బిఆర్ఎస్ పది సంవత్సరాలు నిన్ను పెంచిపోషించింది.రేవంత్ రెడ్డి వేసే ఎంగిలి మెతుకుల కోసం మైనంపల్లి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లో తిరగకుండా చేస్తానని మైనంపల్లి అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే టిక్కెట్,ఎమ్మెల్సీ,గ్రేటర్ అధ్యక్ష పదవి బిఆర్ఎస్ ఇచ్చింది. పేపర్ పేరు మార్చుకోవాలని బిఆర్ఎస్ చెప్పడం తప్పు ఎట్లా అవుతుంది. మైనంపల్లి నైజం మాకు తెలుసు ఆకాశం అంత ఎగురుతున్నాడు ఆయన్ను మల్కాజిగిరి ప్రజలు ఛీఛీ అని అంటున్నారు. మైనంపల్లి తన కొడుకు రోహిత్ కు బుద్ధి చెప్పాలి కదా బూతులు మేము తిట్టలేమా.? కేసులు పెట్టాలని, పీడీ యాక్ట్ పెట్టాలని పోలీసులకు చెప్పడానికి మైనంపల్లి రోహిత్ ఏమైనా పోలీసా.? మెదక్ లో పరిస్థితులు బాగోలేదు.కాంగ్రెస్ నాయకులకు చెప్తున్నాం మీరు ఇటుకతో కొడితే మేము రాయితో కొడతాం.. కాంగ్రెస్ పార్టీలో కిందిస్థాయి కార్యకర్తలు బాధతో ఉన్నారు. కేటీఆర్, హరీష్ రావు ఇంటిపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకుంటామా పండబెట్టి తొక్కుతం.! కేటీఆర్,హరీష్ రావు ఇంటికి ఎప్పుడు వస్తారో చెప్పండి. సమైక్య రాష్ట్రంలోనే పెద్ద,పెద్ద వాళ్ళను ఎదిరించాం..హైదరాబాద్ నగరంలో వర్షాలు పడితే ఒక్క మంత్రి దిక్కులేరు. హైడ్రా అసెంబ్లీలో చట్టం చేసింది ఎవరు రెడ్ బుక్ లో ఏం జరుగుతుందో చూస్తున్నాం. బుక్ లో మైనంపల్లి తనచరిత్ర, రేవంత్ రెడ్డి చరిత్ర రాసుకోవాలని మీరు రేవంత్ రెడ్డిని తీసుకురండి మేము కేటీఆర్ ను తీసుకువస్తాం మేధావులు ఎందుకు మాట్లాడటంలేదు. ప్రెస్ క్లబ్ ను కించపరిచే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. రేవంత్ రెడ్డికి హైదరాబాద్ లో ఉన్న అన్ని క్లబ్బుల్లో మెంబర్ షిప్ ఉంది. తెలంగాణ వచ్చాక పోలీసుల గౌరవం పెరిగింది. పోస్టింగుల కోసం,పైరవీల కోసం పోలీసుల స్థాయిని తగ్గించుకోండి. మేము ఫిర్యాదులు ఇస్తే పోలీసులు ఎఫ్ఐఆర్ లు నమోదు చేయడంలేదు. పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా ఉంటే ఏం చేస్తామో కేటీఆర్ చెప్పారు. మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో పోలీసులు భూ తగాదాల్లో తలదూరుస్తున్నారు. పోలీసులకు రాజకీయాలతో సంబంధం ఏంటి.? పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం కరెక్ట్ కాదు. కేటీఆర్,హరీష్ రావుపై దాడి చేస్తామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి , రాగిడి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ నేతలు నంది కంటి శ్రీధర్ ,చిరుమళ్ల రాకేష్ కుమార్ పాల్గొన్నారు

# బోనమెత్తిన కేరళ స్కూల్ విద్యార్థులు





**మల్లాపూర్, జులై 19 (నినాదం):** తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా జరుపుకునే బోనాల పండుగ మల్లాపూర్ మండలం లోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలోనీ కేరళ హై స్కూల్ లో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ సింగ్ జ్యోతి ప్రజ్వలన చేశారు. సికె షీనా అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారికి బోనాలు ఏ సందర్భంలో ఎందుకు సమర్పిస్తారో విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నృత్యలు చేస్తూ, సంగీత తో, పోతురాజుల వేషాదారణ ప్రదర్శనతో పండుగ వాతావరణం అంబరాన్ని అంటేలా సంబరాలు జరిపారు. విద్యార్థులు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను అవగాహన చేసుకుని భావితరాలకు సంప్రదాయా లను భావితరాలకు వారసత్వంగా అందించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురారు సికె షీనా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహంను పరిశీలించిన
# పీడీఎస్‌యూ నాయకుడు రాజేష్




**చేవెళ్ల జులై 19(నినాదం):** చేవెళ్ల ఎస్సీ బాలుర వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పి డి ఎస్ యు నాయకుడు రాజేష్ అన్నారు.శనివారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రం లోని ఎస్సీ బాలుర వసతిగృహంను పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం కురిసిన వర్షాలకు హాస్టల్ లోపల వర్షం నీరు నిలవడంతో గ్రౌండ్ పూర్తిగా బురద గా మారిందని, విద్యార్థులు పొరపాటున బురదలకు వెళితే జారి పడిపోయే ప్రమాదం ఉందని, మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు రోడ్డుపై నుండి వెళ్లే వర్షపు నీరు హాస్టల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకుడు రాజేష్ అన్నారు.

# జిల్లా గ్రంధాలయ చైర్మన్‌కు ఘన స్వాగతం



**మహాదేవపూర్ జూలై 19,( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా ఎన్నికైన కోట రాజబాబుకు మహదేవపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. జిల్లా గ్రంధాల చైర్మన్ గా ఎన్నికైన ఆయన శనివారం మహాదేవపురం మండల కేంద్రానికి చేరుకోగా ఆయనను కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించి మండల కేంద్రంలో భాజా భజంత్రీలతో టపాసులు పేలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు , అంబేద్కర్, జ్యోతిబాపూలే, కొమరం భీమ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత నేత మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు తో ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీ అనుబంధం నేటి ఆయన తనయులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబుతో అనుబంధాన్ని కొనసాగిస్తూ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఎదిగారు. మంత్రి దుద్దిల్ల కుటుంబానికి అనునాయునిగా మహాదేవపూర్ సర్పంచ్ గా రెండుసార్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, కాలేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ గా ఎదిగిన ఆయనకు జిల్లా గ్రంథాలయం చైర్మన్ పదవి రావటంతో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి గ్రంథాలయ చైర్మన్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ రాణి బాయి, కటకం అశోక్, ఎర్రవెల్లి విలాస్ రావు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వామన్ రావు, వరప్రసాద్, భాస్కర వెంకటరమణ, శ్రీనివాస్ రెడ్డి, ఎండి నయూమ్ , బుర్రి శివరాజ్,అస్రార్, నార్లపూర్ శ్రీనివాస్, రవి చందర్,నెన్నెల గట్టయ్య,సమ్మిరెడ్డి, మోతే సాంబయ్య తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు
# నేతల మార్నింగ్ వాక్



**వనపర్తి ప్రతినిధి, జులై 19(నినాదం) :** వనపర్తి పట్టణంలోని 20వ వార్డులో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు శనివారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, 19వ వార్డు మాజీ కౌన్సిలర్ చంద్రకళ, ఎల్ఐసి కృష్ణ యాదవ్, డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదిత్య ఆధ్వర్యంలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు పర్యటించారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు కావాలని ప్రజలు వివరించినట్లు నాయకులు తెలిపారు. వార్డులో నెలకొన్న సమస్యలు, ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందికోట శ్రీను, గోపాల్, రమేష్ యాదవ్, శ్రీశైలం, ప్రవీణ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ బాలికల పాఠశాల్లో శానిటరీ వెండింగ్ మిషన్



**మహాదేవపూర్ జూలై 19 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో శానిటరీ వెండింగ్ మిషన్ మరియు ఇన్సినరేటర్ ను పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఈ మిషనరీ ని ఏర్పాటు చేయించారు. బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని సబ్ కలెక్టర్ మాయాక్ సింగ్ తెలిపారు. విద్యార్థినిల అవసరాలను గుర్తించి వారికి శుభ్రమైన మరియు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు. ఈ మిషనరీ విద్యార్థినిల ఆరోగ్యం మరియు శుభ్రతకు దోహ పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, ఫిజికల్ డైరెక్టర్ పూర్ణిమ తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని గోపాల్ పేట

**అస్తవ్యస్తంగా రోడ్లు, డ్రైనేజీలు**
**శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాలలు**
**బుద్ధారం, గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలి**
**బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**





**వనపర్తి ప్రతినిధి, జులై 19 (నినాదం) :** అభివృద్ధికి నోచుకోని గోపాల్ పేటపై స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి అన్ని విధాలా అభివృద్ధి చేయాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. శనివారం గోపాల్ పేట మండల కేంద్రంలోని కోదండరామస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ప్రజలతో కలిసి బీసీ హాస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్టాండ్, గ్రంథాలయం, ప్రాథమిక పాఠశాల, టైనీ టోయ్స్ హైస్కూల్, సంత జరిగే స్థలాన్ని పరిశీలించి తహసిల్దార్ కార్యాలయం వరకు ఉదయపు నడక సాగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్త సరిగ్గా లేదని, రోడ్లు కూడా అస్తవ్యస్తంగా ఉన్నాయని, వెంటనే రోడ్లు వేసి డ్రైనేజీలు నిర్మించాలన్నారు.ప్రాథమిక పాఠశాల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని కోరారు. బీసీ వసతి గృహాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, విద్యార్థుల సౌకర్యార్థం శాశ్వత భవనాలు నిర్మించాలన్నారు. మండల కేంద్రంలో టైనీ టోయ్స్ అనే ప్రైవేట్ పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులను ఒకే గదిలో కూర్చోబెట్టి బోధిస్తుండటంపై మండల విద్యాశాఖ అధికారికి ఫోన్లో ఫిర్యాదు చేయగా సిబ్బందిని పంపి షోకాజ్ నోటీసులు జారీ చేసి పాఠశాలపై చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ కార్యాలయ ఉద్యోగులు డబ్బులు ఇవ్వనిదే ఏ పని చేయడం లేదని, సమయపాలన కూడా పాటించటం లేదని, అదేవిధంగా కార్యాలయ ఆవరణలో ఉన్నటువంటి ఆధార్ సెంటర్ ప్రతిరోజూ తెరవటం లేదని స్థానిక ప్రజలు రాచాల దృష్టికి తీసుకురాగా.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదని, తీరు మార్చుకోకపోతే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. నూతనంగా మంజూరైన వ్యవసాయ మార్కెట్ రైతులకు అనువుగా ఉండే చోట త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలన్నారు.బుద్ధారం రిజర్వాయర్, గొల్లపల్లి రిజర్వాయరుకు త్వరితగతిన అనుమతులు తెచ్చి నిర్మాణం ప్రారంభించాలని, అప్పుడే రెండు పంటలకు సరిపడా సాగునీరు కేఎల్ఐ ద్వారా అందుతుందన్నారు. వనపర్తి మున్సిపాలిటీలో విలీనమైన నర్సింగాయపల్లికి పోలీస్ స్టేషన్ పరిధి ఇంకా గోపాల్ పేట లోనే ఉందని, దాన్ని వనపర్తి రూరల్ పరిధిలోకి మార్చాలన్నారు. షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న ఓ నాయకుని తీరుతో ఉమ్మడి మండల ప్రజలు, అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు మా దృష్టికి వచ్చిందని, ఈ విషయంపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్, బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, రైతు విభాగం అధ్యక్షుడు పాండురంగ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఉమ్మడి మండల కన్వీనర్ హనుమంతు, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, కన్వీనర్ నరసింహ యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, రాచాల ఎల్లగౌడ్, రవి సాగర్, ప్రసాద్ గౌడ్, యశ్వంత్, రవి నాయుడు, రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**నాచారం, జులై 19 ( నినాదం న్యూస్ ) :** మీర్పేట్- హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి లు. ప్రభుదాస్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని, మ్యాన్ హోల్స్ చుట్టూ కాంక్రీట్ వేసి దృఢంగా ఉండేలా చూడాలని, హెవీ వెకిల్స్ వచ్చినప్పుడు తొందరగా పాడవకుండా ఉంటుందని, రోడ్డు నిర్మాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ లింగరావు, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, దుర్గారెడ్డి, పూస రమేష్, నవీన్ గౌడ్, కుమార్, మహేష్, శేఖర్ గౌడ్, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ రెడ్డి సేవలు మరువలేనివి



**కోదాడ/నడిగూడెం,జూలై 19(నినాదం) :** ఆర్ఎంపి వైద్యులుగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా కాగిత రామచంద్ర పురానికి డాక్టర్ మందడి సత్యనారాయణ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూతుకూరు వెంకటరెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో నిర్వహించిన సత్యనారాయణ రెడ్డి సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఆర్.ఎం.పి వైద్యుడిగా గ్రామానికి కాక పక్కన ఉన్న కరివిరాల ,కోడిపుంజులగూడం, మందడి నర్సయ్య గూడెం ,పలు తండాల ప్రజలకు వైద్య సేవలు చేసి ఎంతో మందిని కాపాడారని కొనియాడారు. అదేవిధంగా ఎన్నికలు ఏదైనా కాంగ్రెస్ పార్టీ మెజార్టీకి గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ, పీఏసీఎస్ ల గెలుపుకు ఆయన వ్యూహాలు రచించే వారిని గుర్తు చేశారు .ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంచి కంటి వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి బంధారపు మల్లికార్జున్, బోళ్ల వీర రెడ్డి, తుమ్మేటి వెంకటరామిరెడ్డి ,అలుగుబల్లి జైపాల్ రెడ్డి, విశ్వనాధ రెడ్డి, కోదాడ గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎస్ కె. రహీం, పత్తిపాక జనార్ధన్ ,చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.